

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 22 ఆగస్టు 2023 పేజీలు : 04


# రీ ఓపెన్ కాకుండా నాణ్యతగా సమస్యలు పరిష్కరించండి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు




స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన గ్రీవెన్స్ ద్వారా ప్రజలు అర్జీల రూపంలో తెలియజేసుకునే సమస్యలను రీ ఓపెన్ క్యాటగిరిలోకి వెళ్లకుండా నాణ్యగా పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన గ్రీవెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ల్యాండ్ అండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొని జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో 176 అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ వర్చువల్ విధానంలో మాట్లాడుతూ, రీ ఓపెన్ పిటిషన్లను 10 ఉన్నాయని, వాటిని సీరియస్‌గా తీసుకొని పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో తహాశీల్దార్లు, ఆర్‌డిఓలు నాణ్యమైన పరిష్కారం అందించాలని, రెవెన్యూకు సంబంధించి ఎక్కువ పిటిషన్లు ఉంటున్నాయని, డిఆర్ఓ ఆధ్వర్యంలో త్వరలోనేటెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల తహాశీల్దార్లతో సమీక్షించుకోవాలని డిఆర్ఓను ఆదేశించారు. ఈ నెల 25న పెనుకొండ నియోజకవర్గం సంబంధించి అభివృద్ధి కమిటీ సమావేశంను శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు స్పందనహాలులో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 21వ తేదిన ఇంటింటి ఓటర్ల సర్వే 100% పూర్తి చేయాలని, ఎన్నికల కమీషన్ ఇచ్చిన సూచనలను బాగా చదివి ఒక బుక్కురూపంలో ముద్రించుకొని మీ వద్ద ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హిందూపురంలో మంగళవారం నుండి సదరన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 30వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 5 లక్షల గృహాలను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గోరంట్ల మండలం మల్లాపల్లిలోజగనన్న వైఎస్ఆర్ కాలనీ ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 24వ తేదిలోపు ఆ కాలనీలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని హౌసింగ్ పిడిని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖలకు సంబంధించి హౌసింగ్ నుండి డిఇ, ఆర్‌డబ్ల్యూఎస్ నుండి ఎఇ, పంచాయతీ రాజ్ శాఖ నుండి డిఇ, విద్యుత్ శాఖ నుండి ఎఇ, ఎపిడి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా సిబ్బంది, కలసికట్టుగా ఆ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ డిపి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణనాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మలజ్యోతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఎస్ఓ వంశీకృష్ణ, ఐసిడిఎస్ పిడి లక్ష్మీ కుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల్లో సంతృప్తిస్థాయి పెంచాలి

## - గ్రీవెన్స్ పరిష్కరించే ముందు అర్జీదారునికి ఫోన్ చేసి మాట్లాడాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి



అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వినియోగదారులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుదాం పిటిషన్ల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచేలా పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు ఆనంద్, నీలమయ్య, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి వేణుగోపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 408 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ గడువులోపు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కరించే ముందు అర్జీదారునికి ఫోన్ చేసి మాట్లాడాలని, సంతృప్తికర పరిష్కారం చూపిస్తున్నామని తెలియచేయాలన్నారు. ఇప్పటి వరకు పరిష్కరించిన జగనన్నకు చెబుదాం పిటిషన్లలో హౌసింగ్‌శాఖ, ఎపిసిపిడిసిఎల్, తదితర శాఖలకు సంబంధించి సంతృప్తి చెందదని కేసులు ఎక్కవగా వున్నాయన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్య క్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లా స్థాయి అధికారుల ప్రమేయం వుండడం ద్వారా కేసులు తగ్గుతాయని, అర్జీలకు నాణ్యమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సోమవారం గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీల్లో వజ్రకరూరు మండలానికి సంబంధించిన రెవెన్యూ అంశాలు ఎక్కవగా వున్నాయని, ఏవైనా సివిల్ సమస్యలు వుంటే మండల స్థాయి కమిటీలకు పంపించాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సోమవారంలోగా ఈకెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రశాంత్‌కుమార్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, ఫిషరీష్ డిడి శాంతి, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో మరోసారి రగులుతున్న రాజకీయం

## - ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ నిర్మాణంపై రగడ






మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



జె.సి ఇంటి వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రి అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ నిర్మాణంపై హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది. ముగ్గురు సిఐలు, 7 మంది ఎస్ఐలతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. గొడవలకు ఎక్కడా తావులేకుండా 30 పోలీసుయాక్టు అమలులో వుందని పోలీసులు తెలిపారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల సమక్షంలో ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నాడు - నేడు కార్యక్రమం కింద గోడల కొలతలు సరిగా లేకున్నా కడుతున్నారని గోడల కొలతలు సరిగా చేసి గోడల నిర్మాణ పనులు చేపట్టాలని ఎలా పడితే అలా నిర్మాణం చేస్తే మీరు కట్టే గోడకు పది నెలలు పడుతుందేమో గాని మా కార్యకర్తలు 9 నిమిషాల్లో ధ్వంసం చేస్తామంటున్నారని ఆయన తెలిపారు. సర్వే చేసి గోడ నిర్మాణం పనులు చేపట్టాలని మూడు నెలల క్రితమే కలెక్టర్, ఆర్డీఓ, తహాశీల్దార్‌ను కోరామన్నారు. నిర్మాణ పనులు సరిగా వుంటే 5 లక్షల రూపాయలను కూడా ప్రజల కోసం ఇస్తానని జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ ప్రహరీ గోడ నిర్మాణ పనులు సరిగ్గానే వున్నాయని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఏదో ఒకటి అలజడి సృష్టించాలని చూస్తున్నారన్నారు. 60 అడుగుల వెడల్పుకు నేను ఒప్పుకుంటున్నానని అయితే రెండు వైపులా సరి సమానంగా గోడలను కూలుద్దామని మంచి రోడ్డు వుంటే ప్రజలకు ఇబ్బంది లేకుండా అటు ఫైర్ స్టేషన్ గాని ఆటోనగర్‌కు కానీ ఇబ్బంది వుండదని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఎక్కడ చర్చకు పెట్టినా నేను వస్తానని ప్రజల ముందే తేల్చుకుంటానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవాల్ విసిరారు.

# మొదటి ప్రాధాన్యతగా "స్పందన" అర్జీలు పరిష్కరించండి

## -జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ప్రజలు ఎంతో నమ్మకంతో స్పందన కార్యక్రమం ద్వారా అందించే అర్జీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి నాణ్యమైన పరిష్కారం అందించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 39 పిటిషన్లను జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్‌పి స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా విని, సంబంధిత అధికారులకు బదలాయించి సత్వరం నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ముఖ్యగా వికలాంగులు, వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నవారి వద్దకు ఎస్‌పినే స్వయంగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి విష్ణు,



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, దిశ డిఎస్‌పి వరప్రసాద్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కౌకుంట్ల పంచాయతీలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.31 కోట్ల లబ్ధి..!

## -పీఏబీఆర్ ముంపు బాధితులకు ఇంటిపట్టాలిచ్చాం..ఇళ్లు మంజూరు చేస్తాం

## -ప్రజలు ఎవరి ఇంటిముందు చేతులు కట్టుకొని నిలబడే పరిస్థితులు నేడు లేదు

## -వై.రాంపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



వై.రాంపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం



లబ్దిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త**

కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు డీబీటీ కింద 11 కోట్లు, నాన్ డీబీటీ కింద మరో 20 కోట్ల రూపాయలు ప్రజలకు లబ్ది చేకూరిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని వై.రాంపురం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా ఆయన పాల్గొన్నారు. ఆయన గ్రామానికి చేరుకోగానే డప్పు వాయిద్యాలతో పూలజల్లు కురిపిస్తూ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎర్రిస్వామి తాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్ల వైసీపీ పాలన జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేకూరిన లబ్దిను వివరిస్తూ లబ్దిదారులకు బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీసిన ఆయన వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ కనబడని అభివృద్ధి నేడు గ్రామాల్లో కనిపిస్తోందన్నారు. కౌకుంట్ల పంచాయతీలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దికోసం ఎవరి ఇంటి ముందు చేతులు కట్టుకొని నిలబడే పరిస్థితులు నేడు లేవని సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు ప్రజలవద్దకే వెళ్లి అన్నీ అందిస్తున్నారని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనపట్ల ప్రజలు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కౌకుంట్ల పంచాయతీలో పెత్తందారీల పెత్తనాలకు కాలం చెల్లిందని ప్రజలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారన్నారు. పీఏబీఆర్ ముందు బాధితులకు ఇంటిపట్టాలిచ్చామని వారికి ఇళ్లు కూడా మంజూరు చేయిస్తామన్నారు. పంచాయతీలోని గ్రామాలకు పీఏబీఆర్, జీడిపల్లి రిజర్వాయర్లు సమీపంలోనే ఉన్నాయని ఇక్కడి రైతులు పంటలు బాగా పండించుకొంటున్నారని వారి జీవన ప్రమాణాలు బాగా పెరిగాయన్నారు. వై.రాంపురంలో త్వరలో జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, వైకేపీ ఏపీఎం శివయ్య, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, వైసీపీ ఇతర నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పల్లె పల్లె తిరిగి...గడప గడప తాకి..!

## ❖ నేటి నుంచి 4వ విడత ప్రజాసంక్షేమయాత్ర ❖ సాకారం చేసిన సంక్షేమం..అందించిన అభివృద్ధే అజెండా



గతంలో పట్టం కట్టిన యాడికి పట్టణ ముఖచిత్రం



చెన్నకేశవా మరోసారి కరుణించవా..!

**తాడిపత్రి, ఆగస్టు21, ప్రభాతవార్త**

తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయ పరంపరలో పెద్దవడుగూరు మండలం తర్వాత యాడికి మండలానిదే ప్రాధాన్యత పాత్ర. రైతు బలగం ఎక్కువగా ఉన్న పెద్దవడుగూరు మండలం 6,278 ఓట్ల మెజారిటీ నిస్తే, నేతల(కార్యకర్తలు), నేతన్నల బలమున్న యాడికి మండలం 2,642 ఓట్ల ఆధిక్యతనిచ్చి తన ప్రత్యేకతను చాటుకుంది. అలాంటి యాడికి మండలానికి తాడిపత్రి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. త్వరలోనే సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గడప గడపను తాకుతూ..పల్లె పల్లెలో తిరుగుతూ మరోసారి అవకాశం ఇవ్వాలంటూ తలపెట్టిన ప్రజాసంక్షేమ యాత్ర నేటి నుంచి ప్రారరంభం కానుంది.

### 20 గ్రామాలు..60.4 కి.మీ.

నియోజకవర్గంలో జనవరి 26న పెద్దవడుగూరు మండలం నుంచి ప్రారంభమైన ప్రజాసంక్షేమ యాత్ర తదనంతరం పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ మండలాల్లో దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. గత 7 నెలుగా ప్రజా సంక్షేమయాత్ర, గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారు. నేటి నుంచి యాడికి మండలంలో ప్రారంభం కానున్న ప్రజాసంక్షేమ యాత్రతో నాలుగు మండలాలు చుట్టినట్లవుతుంది. యాడికి మండలంలో 20 ప్రధాన గ్రామాలను తాకుతూ 60.4 కి.మీ మేర తిరగనున్నారు. ఈ సందర్భంగా 35,960 మంది ఓటర్లను ప్రత్యక్షంగానూ,8,937 మంది ఓటర్లను పరోక్షంగానూ ఆయన కలవనున్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుతీరు, ఇంకా తన దృష్టికి రాకుండా మిగిలిపోయిన ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారమే పరమావధిగా ఎమ్మెల్యే తన పాదయాత్రకు ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగుతున్నారు.

### అభివృద్ధి..సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు..!

యాడికి మండలంలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తన ప్రజా సంక్షేమ యాత్రను ఆయన కొనసాగించనున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగేళ్ల పాటు యాడికి కాలువకు సాగునీరు అందించడం ద్వారా ప్రతి ఏటా దాదాపు వెయ్యి ఎకరాల పంట సాగుకు ఎమ్మెల్యే పెద్దారెడ్డి దోహదపడ్డారు. రాయలచెరువు చెరువుకు మూడేళ్ల పాటు నీటిని విడుదల చేయడం ద్వారా, ఒకసారి మరువ పారడం ద్వారా సమీప గ్రామాల్లోని బోరుబావుల్లో నీటి మట్టం పెరగడంతో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆయన చేయగలిగారు. యాడికి, రాయలచెరువుల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి అవసరమైన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయించి నిర్మాణ పనులు వేగవంతం చేయగలిగారు. యాడికి మేజర్ పంచాయతీలో ఇంటింటికి తాగునీటి కొళాయిల ఏర్పాటు, రాయలచెరువులో మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు, రాయలచెరువులో దీర్ఘకాలిక సమస్యైన విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రం భవన నిర్మాణం, యాడికి, రాయలచెరువుల్లోని హిందూ శ్మశానవాటికలతో పాటు యాడికిలోని ముస్లిం, క్రిష్టియన్ల శ్మశాన వాటికల అభివృద్ధి పనులు పూర్తి చేసి ఆయా వర్గాల ప్రజల అభిమానం ఎమ్మెల్యే చూరగొన్నారు. బోగాలకట్ట,చందన గ్రామాల పరిధిలో విద్యుత్తు ఉపకేంద్రాల ఏర్పాటుతో మండల ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలను ఆయన చేరువ చేయగలిగారు. వీటితో పాటు మండల కేంద్రంలో 'కాల్ సెంటర్'ను ప్రారంభించి ఎప్పటికప్పుడు ప్రత్యేక సిబ్బంది ద్వారా మండల వ్యాప్త ప్రజల సమస్యలను, సంక్షేమపథకాల అమలు తీరును తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ ఎమ్మెల్యే తనదైన ప్రత్యేకతను చాటుతున్నారు. రాయలచెరువులో సీవీ రమణారెడ్డి, లక్షుంపల్లిలో కడితం భాస్కరరెడ్డి, పుప్పాలలో రామచంద్ర అనే దాతల్లో ప్రేరణ కలిగించి, ఉచితంగా స్థలాలను సేకరించి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడానికి అవసరమైన పీహెచ్‌సీ, సచివాలయాల భవనాల నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. గడప గడపకు వెళ్లినప్పుడు ఎదురైన సమస్యలను ఎప్పడికప్పుడు, ఎక్కడికక్కడ పరిష్కరించడం బాధితులకు మంచి ఉపశమన కలిగించిందని చెప్పవచ్చు.

# పదవీ కాంక్షతో విశ్వేశ్వరరెడ్డి నైతిక విలువకు తిలోదకాలిచ్చారు..!

**-ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓట్ల తొలగింపు శోచనీయం**

**-జెడ్పీ మాజీ సీఈఓ, సీఈఓలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను స్వాగతిస్తున్నాం**

**-విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్**




విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్

**ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పదవీ కాంక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నైతిక విలువలకు తిలోదకాలిచ్చారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీష్ విమర్శించారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన

మిగతా 2లో...

## అక్రమ కేసులకు భయపడం



మాట్లాడుతున్న జనసేన నాయకులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ చిలమత్తూరు జనసేన మండల అధ్యక్షులు చిన్నప్రవీణ్‌తో పాటు మరో ఇద్దరిపై ఇటీవల కర్ణాటక రాష్ట్రం బాగేపల్లిలో నమోదైన కేసుపై స్పందిస్తూ సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రముఖ నాయకుని ప్రోద్బలంతో అక్రమ కేసులు పెట్టారని, తప్పుడు కేసులకు జనసేన నాయకులు భయపడేదిలేదని రుణాలు ఇప్పిస్తామంటూ మోసం చేసే వ్యక్తి రమేష్‌బాబు అలాంటి చీటర్‌తో కలిసి మాపై తప్పుడు కేసులు బనాయించిన వారికి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కేసులో వున్న నలుగురికి మద్యం సేవించే అలవాటు లేకపోయినా తప్పతాగి దాడి చేశారంటూ తమపై తప్పుడు కథనాలు వ్రాసిన ఓ మీడియాపై న్యాయపరంగా పోరాటానికి సిద్ధమన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుకొండలో మహాశక్తి



కరపత్రాలను అందిస్తున్న కమలమ్మ

**పెనుకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పెనుకొండ నగర పంచాయితీలో తెలుగుదేశం పార్టీ మహిళా మహాశక్తి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బికె.సతీమణి కమలమ్మ, హిందూపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మల ఆధ్వర్యంలో పట్టణంలోని 6, 7, 8 వార్డులలో మహాశక్తి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ముస్లిం మహిళలు కమలమ్మకు భారీ పూలమాల వేసి స్వాతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గం అధ్యక్షురాలు అనసూయమ్మ, బేబి, నాగమణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఈ నెల 24, 25వతేదీల్లో కదిరి పట్టణంలో జరిగే ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సోమవారం ప్లీనరీ సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ అందరికి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకరావాలని విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన నింపడం కోసం సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని కావునా ప్లీనరీ సమావేశాల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హర్షకుమార్, రంగ, బాబాఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి

**హిందూపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణం ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని చర్చి గ్రౌండ్‌లో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు పట్టణంలోని ఓ హోటల్‌లో పనిచేస్తూ మద్యం సేవించేవాడని పోలీసులు తెలిపారు. మృతుని చేతిపై అభి అనే పచ్చబొట్టు వున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఒకటవ పట్టణ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## పేరూరులో మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం

**రామగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



మహిళలకు కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నాయకులు

మండలంలోని పేరూరు గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు మేనిఫెస్టోపై సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మహిళల కోసం మిని మేనిఫెస్టోలో ప్రత్యేకంగా పథకాలు రూపొందించారని, మీరందరూ గమనించి టీడీపీకి ఓటు వేయాలని కోరుతున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గ్రామాలలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందో గమనిచాలన్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే సుబ్రహ్మణ్యం, నాయకులు మల్లికార్జున, నారాయణ, శ్రీరాములు, చిత్తరంజన్, బొమ్మయ్య పాల్గొన్నారు.

## ఐటిఐ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**లేపాక్షి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలకు ఎదురుగా వున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మూడవ విడత అడ్మిషన్లు ఈ నెల 27 నుండి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాయపరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేపాక్షి ఐటిఐ కళాశాలతో పాటు 14 ప్రైవేటు ఐటిఐ కళాశాలల్లో ఖాళీగా వున్న సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 27వతేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 28వతేదీన సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఈ నెల 30వతేదీన కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐటిఐలో శిక్షణ పొందిన తరువాత అన్ని ప్రభుత్వ రంగ తయారీ పరిశ్రమల్లోను, అధికార ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు వుంటాయని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రఘువీరా సేవలు మరువలేనివి

**- సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్**



సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుల బృందం

**సోమందేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి చేసిన సేవలు మరువలేనివని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి గంగాధర్ పేర్కొన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అత్యున్నత మండలి సీడబ్ల్యూసీ శాశ్విత సభ్యుడిగా ఎ oపికైన రఘువీరారెడ్డి ఢిల్లీ నుంచి సోమవారం బెంగుళూరుకు చేరుకున్న సందర్భంగా కొడికొండచెక్‌పోస్టు వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి జై జైలు కొట్టారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి సిడబ్ల్యూసీలో ఎంపికైన ఏకైక వ్యక్తి రఘువీరారెడ్డి కోవడం గమనార్హం. ఈ సందర్భంగా మండల విలేకర్లతో గంగాధర్ మాట్లాడుతూ..30 మంది సభ్యులతో కూడిన అత్యున్నత సిడబ్ల్యూసీ వర్కింగ్ కమిటీలో రఘువీరారెడ్డి పేరు చోటు చేసుకోవడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దాదాపు 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ.. ఇటీవల కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో బెంగుళూరు ప్రాంతంలో రఘువీరా ప్రచారం లాభించి అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవలం చేసుకోవడంలో రఘువీరా పాత్ర మరువలేనిదన్నారు. అందరితో కలుపుగోలు మనస్తత్వం ఉన్న రఘువీరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని భవిష్యత్తులో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ఏకైక లక్ష్యంగా రఘువీరా నేతృత్వంలో తామంతా కలిసి పని చేస్తామన్నారు. త్వరలో జరగబోవు ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఆపర్టీ విజయఢంకా మోగిస్తుందని, తద్వారా 2024 ఎ న్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రఘువీరాకు స్వాతం పలికిన వారిలో సోమందేపల్లి మాజీ సర్పంచు విశ్వనాథ రెడ్డి, వడ్డే వెంకటేషులు, రాయప్ప, వెంకటేషులుతోపాటు తదితరులు ఉన్నారు.

## వార్డు మెంబర్‌గా గెలిచినందుకు అభినందనలు



అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

**అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి పంచాయితీ రెండవ వార్డు మెంబర్‌గా తెలుగుదేశం పార్టీ తరుపున గెలిచిన నరసింహమూర్తిని సోమవారం మడకశిర బాలాజీ తెలుగుదేశం కార్యాలయంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. గుండుమల తిప్పేస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మూడు వార్డుల్లో పోటీ చేసి విజయకేతనం ఎగురవేసిందని, ఇది సమిష్టి కృషి అని, గెలుపుకోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. రాబోవు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకోరా..



చెత్తకుప్పలను చూపుతున్న జడ్పిటిసి ఉమేష్

**అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళిలో గత వారం రోజులుగా చెత్తకుప్పలను ఎత్తించకపోవడంతో బస్టాండ్ ప్రాంతంలో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయి. ఆ చెత్తల్లోనే మురికి నీరు ఇళ్లలో శుభ్రం చేసిన మురికి నీరు అందులో వేయడం మూలంగా ముక్కుపుటలు అధిరేలా దుర్గంధాన్ని వెత జల్లు తున్నాయి. వారం తరబడి చెత్తను తొలగించకపోవడంతో అందులో మురికి నీరు చేరి అందులో దోమలు, ఈగలు, పందులు, స్వైర విహారం చేస్తున్నాయి. వీటి భారిన పడిన ప్రజలు రోగాలకు గురవుతున్నారు. పంచాయితీ వీధులను, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేవారు వాటిని పట్టించుకోకపోవడంతో సామాన్య ప్రజలు పాదాచార్యులు అక్కడ తిరగాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ నిధులు, మండల పరిషత్ నిధులు ఉన్నాయి కావున ఇలాంటి వాటిని శుభ్రం చేయించాలని జడ్పిటిసి ఉమేష్ డిమాండ్ చేశారు. పేరుకు మండల కేంద్రం ఈ పంచాయితీ ప్రజలు ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించింది ఇందుకునే అని జడ్పిటిసి ప్రశ్నిస్తున్నారు.

## తహశీల్దారుకు సన్మానం

**అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన తహ శీల్దారు జమానుల్లా ఖాన్ ను సబ్ కలెక్టర్ ఉత్తమ తహశీల్దారుగా ఎంపిక చేసి సన్మానించారని, ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కెజిఎ గుప్తా కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్, సోమ వారం తహశీల్దారు జమానుల్లా ఖాన్‌ను కార్యాలయంలో సన్మానించారు.

## సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్నికపై హర్షం

**అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి కి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అగళి బస్టాండ్ ప్రాంతంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పటాసులు పేల్చారు. రఘువీరారెడ్డి రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు త్యాగరాజు, రాజన్న, దేవరాజు, రెడ్డి, అన్నప్ప, నర్సప్ప, చిక్కవన్నప్ప, ఆర్‌జెహల్లి బాషా, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణముగా తీర్చిదిద్దేందుకు మా వంతు కృషి చేద్దాం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్,ఆగస్టు 21,ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాల విద్యారిథనిలు సోమ వారం ప్లాస్టిక్ వాడకంపై వచ్చే అనార్థలను తెలిపెందుకు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు పలు కూడలిలో ర్యాలీలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డోల పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల భవిష్యత్ దరాలకు అది అనర్థాలుగా తయారవుతుందని,ప్లాస్టిక్ వద్దు -పేపర్ బ్యాగ్ ముద్దు అన్న నినాదంతో తాము ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్లాస్టిక్‌ను ధర్మవరంలో పూర్తిగా నివారించేందుకై ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్లాస్టిక్ సేకరణలో భాగంగా 1000 కేజిలు ప్లాస్టిక్ చేకరించిన వారికి 50 వేల రూపాయలు, 1000 కేజిల లోపు సేకరించిన వారికి 30 వేల రూపాయలు,20 వేల రూపాయలు బహుమతిగా ఈ నెల 23వ తేదిన ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడామైదానంలో నగదు బహుమతిని అందజేస్తామన్నారు. పర్యావరణాన్ని పరిక్షించాల్పిన బాధ్యత పట్టణ ప్రజలపైన ఉందన్నారు. కుటుంబ ములోని ప్రతి ఒక్కరూ ఇంటిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా వాడటం మానేయాలని వారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్,ఆగస్టు 21,ప్రభాతవార్త**

దోమల ద్వారా వ్యాపించు వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెడికల్ అఫిసర్ డాక్టర్ సురేష్ నాయక్,ఎస్సీఓ జయరాం నాయక్,ఆధ్వర్యంలో ఎన్సీకే పురం ఉన్నత పాఠశాలలో దోమ ద్వారా వ్యాపించు వ్యాధుల నియంత్రణపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ యెక్క చరిత్ర గురించి తెలుపుతూ,దోమ యొక్క లార్వాదశ నుంచి దోమ నుండి సంబవించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా,టైఫాయిడ్ ఎలా సంభవిస్తుంది? వాటి నుంచి నివారణ చర్యలు గూర్చి తెలిపారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని,లేనియోడల వివిధ వ్యాదులు వచ్చే ఆవకాశం ఉందని తెలిపారు.సోంత వైద్య చేసుకోకుండా ప్రజలకు అనుకూలమైన అర్బన్ హెల్త్ పెంటర్లు లేదా ప్రభుత్వ ఆసుపత్రి యందు తగిన సమయంలో వైద్య చికిత్సలను అందిస్తే వ్యాధి నయం అగునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

## తెదేపా తీర్థం పుచ్చుకున్న మైనార్టీ నాయకులు



టీడీపీ పార్టీలోకి చేరిన మైనార్టీనాయకుడు రవూఫ్

**ధర్మవరం రూరల్,ఆగస్టు 21,ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు రవూఫ్ వైసీపీ పార్టీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు.టీడీపీ పార్టీ అధికార ప్రతినిధి,ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో అనంతపురంలోని ఆరవింద నగర్‌లో గల ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు.మైనార్టీ నాయకుడు రవూఫ్‌ను పరిటాల శ్రీరామ్ టీడీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.టీడీపీ పార్టీలోకి చేరిన రవూఫ్ మాట్లాడుతు మైనార్టీల,పేద,మధ్య తరగతి ప్రజలకు మేలు జరగాలంటే టీడీపీతోనే సాధ్యం అని ఈయన పేర్కొన్నారు.ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మా పై నమ్మకంతో తెదాపా పార్టీలోకి చేరిన మైనార్టీ నాయకులు రవూఫ్‌కు,మైనార్టీ సోదరులకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు.

## పదవీ కాంక్షతో విశ్వేశ్వరరెడ్డి నైతిక విలువకు తిలోదకాలిచ్చారు..!

మొదటి పేజీ తరువాయి...

విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓట్లు తొలగింపు, దొంగ ఓట్లు, నకిలీ ఓట్లు చేర్పించడంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి వాటికి పాల్పడిన ఉరవకొండ నియోజకవర్గ ఈఆర్ఓలుగా పనిచేసిన స్వరూపరాణి, భాస్కర్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో గెలవలేమని తెలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అధికారులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలాంటి కక్కుర్తి పనులను పాల్పడటం సిగ్గుచేటన్నారు. పదవీ కోసం ఆయన ఏమైనా చేయడానికి సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. గతంలో సీపీఐ పార్టీలో ఉంటూ ఎంపీ సీటు కోసం స్నేహితులతోనూ, పార్టీ నాయకులతోనూ తగాదాపడి పార్టీను వదిలి పెట్టారని అనంతరం సీపీఎం పార్టీలో చేరిన విశ్వేశ్వరరెడ్డికి ఆ పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి 2004లో ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వడం జరిగిందని ఓడిపోయిన తరువాత పదవి కోసం ఆ పార్టీను వదిలిపెట్టి కాంగ్రెస్ పార్టీలోనూ, అనంతరం వైసీపీలో చేరారన్నారు. పదవీ కాంక్ష, అధికార దాహంతో సొంత తమ్ముడు మధుసూదన్‌రెడ్డితో సైతం తగాదాపడి దూరం చేసుకున్నాడన్నారు. అంతే కాకుండా సమీప బంధువు అయిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని సైతం దరిచేరకుండా చేసుకున్నారని ఆరోపించారు. తన తండ్రి నారాయణరెడ్డి పనిచేసిన సీపీఐ పార్టీకి కూడా ఉరవకొండలో గండి కొడుతూ పార్టీలో పనిచేస్తున్న అనేకమంది వ్యక్తులకు ప్రలోభాలుపెట్టి వైసీపీలో చేర్చుకోవడం జరిగిందన్నారు.

విశ్వేశ్వరరెడ్డి ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓట్లు తొలగించి దొంగ ఓట్లు, నకిలీ ఓట్లు చేర్చుకోవడంతోనే 2024 ఎన్నికల వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండానే వైసీపీ ఓడిపోయి తెలుగుదేశం పార్టీ గెలించిందన్నారు. ఈఆర్ఓ భాస్కరరెడ్డిపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడంవల్ల ఆయన బలి పశువు అయ్యారని ఆరోపించారు. భాస్కర్‌రెడ్డి పలు అక్రమాలకు పాల్పడినట్లు రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు తెలిసినప్పటికీ కూడా ఆయనపై చర్యలు తీసుకోకపోవడంతో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేయడంతో ఆయనపై చర్యలు తీసుకుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులపై ఆ పార్టీ అదిష్టానం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు. పదవీ కాంక్షతో దిగజారుడు రాజకీయాలను విశ్వేశ్వరరెడ్డి ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉరవకొండ నియోజవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, డి.సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**రామగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త**



మృతి చెందిన మధు

మండలంలోని కుంటిమద్ది గ్రామంలో ఓ యువకుడు ఊజీమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కుంటిమద్ది గ్రామానికి చెందిన మధు (25) అనే యువకుడు డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నాడు. ఇంటిలో ఊజి మాత్రలు మింగి అపస్మారక స్థితిలోపడి ఉన్నాడు. కుటుంబసభ్యులు గమనించి మధును ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడచికిత్స పొందుతూ మృతి చెందాడు. యువకుడికి తల్లి చిన్నతనంతో చనిపోగా సోదరుడు ఏడాది క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణతో తేడాలి ఉంది.

## ఈ నెల 22 నుండి ఆధార్ మొబైల్ కేంద్రాలు

**బత్తలపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలో ఈ నెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆధార్ మొబైల్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సౌజన్యకుమారి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ విజయవాడ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశాల మేరకు 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు మొబైల్ ఆధార్ కేంద్రాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ఆదేశాల ప్రకారం 22వ తేదీన అప్పరాచ్చెరువు, 23న రామాపురం, 24న డి.చెర్లోపల్లి, 25న దంపెట్ల సచివాలయాలలో తంభాపురం సచివాలయ డిజిటల్ అసిస్టెంటు శ్రీకాంత్ ఆధార్ అప్‌డేట్, రిజిస్రేషన్‌ను చేస్తారన్నారు. అదేవిధంగా 22న సంజీవపురం, 23న ఈదుల ముష్టూరు, 24, 25న మాల్యవంతం, సచివాలయాలలో సంజీవపురం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ గంగాధర్ ఈ ఆధార్ క్యాంపు నిర్వహిస్తారన్నారు. కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆయా కేంద్రాలలో ఇంచార్జ్‌లు, వెరఫికేషన్, మొబిలైజేషన్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ వారు, అంగన్‌వాడి సిబ్బంది తమ విద్యార్థులకు ఆధార్ కేంద్రాలలో ఆధార్ నమోదు చేయించుకోవాలన్నారు.

## నేటి నుండి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

**చిలమత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

సచివాలయాల పరిధిలో మంగళవారం నుండి ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ నరేష్‌క్రిష్ణ తెలిపారు. ఈ మేరకు 22న కొడికొండ, 23న దేమకేతేపల్లి, 24న చాగలేరు, 25న చిలమత్తూరు 3వ సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు మంత్రి ఉషాశ్రీ చరణ్ పర్యటన

**కంబదూరు.ఆగస్టు 21,ప్రభాతవార్త**

కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామంలో నేడు ఉదయం 10 గంటలకు మంత్రి ఉషాశ్రీ చరణ్ పర్యటించనున్నారు.అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయు కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొంటున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.కావున మండలంలోని ప్రజా ప్రతి నిధులు,ఆధికారులు,వైసీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు కోరారు.

## ఏపిటిఎఫ్ 257 మండల కార్యవర్గం ఏర్పాటు

**- ఏపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా జి.ఆంజినేయులు**

**కనగానపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మామిళ్లపల్లి ఎంపిపి స్కూల్‌లో సోమవారం ఏపిటిఎఫ్ 257 నూతన మండల కార్యవర్గ ఏర్పాటు జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బికె.ముత్యాలప్ప, జిల్లా అధ్యక్షులు కోదూరు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏపిటిఎఫ్ 257 మండల ప్రధాన కార్యదర్శి జి.ఆంజినేయులు, అధ్యక్షులుగా కె.నాగేంద్ర, గౌరవ అధ్యక్షులుగా కెసి.ఆనంద్, జిల్లా కౌన్సిలర్లుగా గోపాల్‌నాయక్, మహ్మద్ రఫీ, నాగమ్మ, పుల్లప్ప, ఉపాధ్యక్షులుగా సుధాకర్, వన్నూరప్ప, రామసుబ్బారెడ్డి, బాబ్జాన్, విజయకుమారి, కార్యదర్శిలుగా ఫక్రుద్దీన్, ఓబిరెడ్డి, దాదాఖలందర్, మురళీ, నాగరాణి, లక్ష్మన్న, ఆడిట్ కన్వీనర్ రామకృష్ణ, ఆడిట్ కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్య, లలితకుమారి, శ్రీనివాసులు, పవన్‌కుమార్, బాబులను ఎన్నుకున్నారు. ఏపిటిఎఫ్ 257మండల ప్రధాన కార్యదర్శి జి.ఆంజినేయులు మాట్లాడుతూ.. తమ కార్యవర్గం ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి ఉపాధ్యాయుల హక్కులను సాధజంచుకునేందుకు చేస్తామని ఆయన అన్నారు.

## వార్డు మెంబర్లులను సన్మానించిన టీడీపీ మడకశిర ఇంచార్జ్



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం,ఆగస్టు 21,ప్రభాతవార్త**

మండల పరిధిలో నిడ్రగట్ట గ్రామం నందు నాలుగవార్డు మెంబరుగా విజయం సాధించిన కెంచమ్మ మహలింగప్పలను మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మాణం చేశారు.తెలుగు దేశం పార్టీ వార్డు మెబర్ విజయానికి కృషి చేసిన స్థానిక సర్పంచ్ లోకేష్,హనుమంతరాయ ఇతర సీనాయర్ నాయకులను ఆయన ఆభినందించారు.ఆదే విశంగా మండల పరిధిలోని హెమావతి గ్రామ పంచాయతీ కెంకెర గ్రామం నందు ఐటీడీపీ కన్వీనర్ నింగేగౌడ్ వారి బంధువు గోపాల్ గారా గృహప్రవేశంకు హాజరై సత్యనారాయణ పూజా కార్యక్రమంలో పాల్గొన్నరు.ఈ కార్యక్రమం నందు టీడీపీ నాయకులు టీడీపీ జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి,మండల కన్వీనర్ గణేష్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, నింగేగౌడ్, కుమారస్వామి, నవీన్,రామచంద్రప్ప, ధనుంజయ,శివకుమార్,శ్రీనివాస్, తిప్పయ్య, గౌడరంగప్ప, క్లస్టర్ ఇంచార్జ్‌లు కృష్ణమూర్తి,రవి,పట్టణ అధ్యక్షులు నాగరాజు,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 77వేలకు చేపల వేలం పాట



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం,ఆగస్టు 21,ప్రభాతవార్త**

మండల పరిధిలో వలస గ్రామంలోని చెరువులో యెపల పెంపమునకు గ్రామ సంచియతీ సర్పంచ్ నాగవేణి జితేంద్ర ఆధ్వర్యంలో ఈఓఆర్‌డి భాస్కర్,గ్రామ కార్యదర్శి ఈరన్నల సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యలయం నందు సోమవారం వేలం పాటను నిర్వహించారు.2023-24 సంవత్సరమునకు గాను చెరువులో చెపల పెంపమునకు గాను జరిగిన వేలం పాట యందు వలస గ్రామమానికి చెందిన బోప్పన్న గారా దాసప్పకు 77 వేల రూపాయలకు వేలం పాట దక్కించుకున్నట్లు అధికారులు ప్రకటించారు.

# నియోజకవర్గంలో ఒక్క దొంగ ఓటు ఉండటానికి వీలులేదు..!

## - 10వేల ఓట్లు తొలగింపునకు తామిచ్చిన పిర్యాదు మేరకు విచారణ - జాగ్రత్తలు పాటించకపోవడంతోనే స్వరూపరాణి, భాస్కర్‌రెడ్డిల సస్పెన్షన్ - ఏదో గొప్ప విషయం సాధించామన్నట్లు టీడీపీ ప్రచారం చేసుకొంటోంది - వై.రాంపురంలో విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో ఒక్క దొంగ ఓటు కూడా ఉండటానికి వీలు లేదని దీనికోసం తమ పోరాటం కొనసాగుతుందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని కౌకుంట్ల పంచాయతీలోని వై.రాంపురం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019-21 మధ్య ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జరిగిన ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా ఓటర్ల తొలగింపులకు సంబంధించి నోటీసులు జారీ చేయడం లాంటి జాగ్రత్తలు పాటించకపోవడంతోనే ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులు స్వరూపరాణి, భాస్కర్‌రెడ్డిలను సస్పెండ్ చేసిందని ఇదేదో తాము గొప్ప విజయం సాధించామన్నట్టు టీడీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. సస్పెన్షన్‌కు గురైన అధికారులు చనిపోయిన వారి ఓట్లనే తొలగించారని కేవలం కొన్ని నిబంధనలు మాత్రమే పాటించలేదన్నారు. నియోజకవర్గంలో 10వేల వరకు దొంగ ఓట్లు ఉన్నాయని వాటిని తొలగించాలని తాము ఎన్నికల కమీషన్‌ను కోరగా కమీషన్ విచారణ ఆదేశించిందన్నారు. విచారణ సమయంలో ఒత్తిడిలకు అధికారులు ఎవ్వరూ లొంగవద్దని నిబంధనల మేరకు నడుచుకొంటూ దొంగ ఓట్లు ఒక్కటి లేకుండా చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ విచారణ నిష్పక్షపాతంగా జరుపాలని ఆదేశించిందని ఎవ్వరూ ఎవరికీ భయపడవద్దన్నారు. ఇదివరకటి తరహాలో చనిపోయిన వారి ఓట్లు, ఎక్కడో స్థిరపడినవారు, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నవారు ఇక్కడికి వచ్చి ఇక్కడ ఓట్లు వేయకుండా చేస్తామన్నారు.



వై.రాంపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# ఈ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో చేపట్టిన ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. సోమవారం అనంత పురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ క్రాప్ బుకింగ్, పిఎం కిసాన్, సివిల్ సప్లయిస్, రీసర్వే, నాడు - నేడు, ఉపాధి హామీ, స్పందన గ్రీవెన్స్, తదితర అంశాలపై ఆర్డీఒలు, నియోజకవర్గం మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, తదిత రులతో జాయింట్ కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను సెప్టెం బర్ 15వతేదీ లోపు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పొలాలకు అధికారులు వెళుతున్నారా లేదా అనేది పరిశీలిం చాలని, రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈ క్రాప్ బుకింగ్‌ను పక్కాగా నమోదు చేయాల న్నారు. పిఎం కిసా న్ పథకానికి సంబంధించి పోర్టల్‌లో రైతుల వివరాలు అప్‌డేట్ చేయాల న్నారు. అర్హులైన వారికి బియ్యం కార్డులను గడువులోపు అందించాలని, ఇందుకు సంబంధించి 26 అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్‌ఎలో పెండింగ్‌లో వున్నాయని, వాటిని త్వరగా పరిష్కరిం చాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వేను పకడ్బం ధీగా చేపట్టాలని, చిన్న చిన్న ఫిర్యాదులు కూడా రాకుండా సకాలంలో రీ సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రధాన్యత భవన నిర్మాణాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఒ ప్రశాంత్ కుమార్, వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడి ఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, ఆర్‌డ బ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్ బాష, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజ యలక్ష్మి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అధికారులు

# 13 వేల దొంగ ఓట్లకు అడ్డుకట్ట వేయండి

## - జిల్లెడు బండ ప్రాజెక్టు, తాడిమర్రిలో కూల్చిన ఇళ్ళకు పరిహారం చెల్లించండి - జిల్లా కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:

ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 13 దొంగ ఓట్లను ఓటర్ల జాబితాలో చేరుస్తున్నారని, దీనికి అడ్డు కట్టు వేయాలంటూ ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం 'స్పందన' కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామ పంచాయతీ పరిదిలో ఎటువంటి ప్రజాభిప్రాయం లేకుండా సుమారు 3 హెక్టార్ల విస్తీర్ణ ంలో అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఏర్పాటైన కంకర క్వారీ, క్రషర్‌మిషన్ అనుమతులు రద్దు చేయాలని, ఇక్కడ ఈ క్వారీలో బ్లాస్టింగ్ చేసినప్పుడు సమీపంలోని పంటపొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు గాయాలపాలయ్యే అవకాశం ఉందని, డ్రిప్, స్ప్రింక్లర్లు వ్యవసాయ మోటార్లు కూడా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పవిత్రంగా పూజించుకునే అక్కమ్మగార్ల గుడి ఈ కొండ ప్రాంతంలో ఉందని, ఇక్కడి 10 గ్రామాల ప్రజలు నిత్యపూజలు, జాతర్లు చేస్తుంటారని క్వారీ వలని అందుకు భంగంవాటిల్లుతుందన్నారు. 2023 జనవరి 5వ తేది వెల్లడించిన ఓటరు జాబితా ప్రకారం 287 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను టిడిపి బిఎల్ఎలు పరిశీలించారని, అందులో డబుల్ ఓట్లను, మరణి ంచిన వారి ఓట్లను, శాశ్వతంగా వలస వెళ్ళిన వారి ఓట్లను చేర్చినట్లు గుర్తిం చామ న్నారు. ఈ వివరాలను కలెక్టర్‌కు అందజేసి అధికారుల ద్వారా పరిశీ లించి అధికర పార్టీ దొంగ ఓట్లుగా మలచుకోకుండా చర్యలు తీసుకో వాలని కోరా రు. అలాగే ముదిగుబ్బ మండలం, గుడ్డంపల్లి తాండా సమీపంలో నిర్మి స్తున్న జిల్లేడు బండ ప్రాజెక్టులో 2,500 ఎకరాల భూములు ముంపు నకు గురౌతున్నాయని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం విధివిధానాలు అను సరించకుండా గ్రామ సభలు నిర్వహించకుండా, రైతులుకు ఒక ఎకరాకు ఎంత నష్టపరిహారం అందిస్తారరో చెప్పకుండా ప్రధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడు తున్నట్లు ఆరోపించారు. కావున గ్రామ సభలు నిర్వహించి సేకరించిన ప్రతి ఎక్కరాకు నష్టపరిహారం నిర్ణయించి రైతులకు చెల్లించాల న్నారు. అలాగే తాడిమర్రి మండల కేంద్రలో ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పేరుతో 86 మంది ఇళ్ళు కూల్చి వారు రోడ్డున పడేలా చేశారని, వారికి ఎలాంటి నష్టప రిహారం ఇవ్వకుండా పంచాయతీ, ఆర్అండ్‌బి వారు పరిహారం విషయంలో అనత్యాలు చెబుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కావున రెవె న్యూ అధికారులతో దీనిపై విచారణ చేయించి వ్యాపా ర,నివాసగృహాలు కల్పోతున్న బాధితులకు పరి హారం మంజూరు చేయాలని, వారికి వేరే ప్రాంతంలో ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలం స్పందించి విఆచరణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలియ జేశారు.

**పుట్టపర్తి ఆర్‌టిసి డిపోకు మరిన్ని బస్సులు కేటాయించండి :** శ్రీసత్యసాయి జిలా కేంద్రమైన పుట్టపర్తి ఆర్‌టిసి డిపోకు మరిన్ని బస్సులు కేటాయించి సుదూర ప్రాంతాల కు బస్సులు నడపాలని కోరుతూ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్‌కుమార్ కోరారు. సోమవారం ఆయన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి విచ్చేసే ప్రజలకు రాత్రి 8 గంటలు దాటిన తరువాత ఎటువంటి బస్సు లేకపోవడతో సుదూర ప్రాంతాల ప్రజలు వెళ్ళ లేక తవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాంన్నారు. ముఖ్యంగా పుట్టపర్తి జిల్లా కేంద్రమే కాకుండా ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమన్న సంగతి ఆర్‌టిసి శాఖ మరచిపోయిందని, పుట్టపర్తి నుండి బెంగుళూరు వెళ్ళడానికి సరైన రవాణ వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాక రాజధాని అమరావతి, హైదరాబాద్, చెనై ్న, తిరుపతి తదితర ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే డిపోలో కాలం చెల్లిన బస్సులను తొలగించి వాటి స్థానంలో నూతన బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని విన్నవించారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్తిన్న పరిటాల శ్రీరామ్



కలెక్టర్‌కు వినతి సమర్పిస్తున్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్

# స్వప్నం సాకారానికి సాయం..!

వార్త ప్రభావం

తాడిపత్రి, ఆగస్టు21, ప్రభాతవార్త: ప్రతిభను ప్రోత్సహించే చేతులు సమాజంలో ఇంకా ఉన్నాయని, పేదింటి విద్యార్థుల స్వప్నం సాకారమ వ్వడానికి తమ వంతు సాయమందించడానికి ముందుకు వస్తామని పలువురు దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. ఈ నెల 19న 'వార్త' దినపత్రికలో 'జయ ంతో స్వప్నం సాకారమవుతున్న వేళ' అనే శీర్షికన వెలువడిన కథనానికి పలువురు దాతలు స్పందించి జయవర్ధన్‌కు అవసరమైన రూ.65,500లు ఆర్థిక సాయమందించారు. నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన స్వప్న, జయ వర్ధన్ అనే అక్కాతమ్ముళ్లిద్దరూ వైద్య విద్యకు చోటు దక్కించుకున్న తీరును తెలుసుకున్న లియోక్లబ్ ఆఫ్ యాడికి యువత రూ.20 వేలు, 2001-02 ఏడాదికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.15, 500లు అందించారు. వీరిలాగే చందనకు చెందిన ఎన్ఆర్ఐ రామకృష్ణ రూ. 10 వేలు, తిప్పారెడ్డిపల్లికి చెందిన ఎన్ఆర్ఐ నాగశేఖర్ రూ.10 వేలు, రాయలచెరువుకు చెందిన మోటుపల్లి మనోహర్ రూ.5 వేలు, న్యూవికాస్ రామకృష్ణ రూ. 5 వేలు వంతున మొత్తం రూ. 65,500లు స్థానిక విజన్ స్కూల్‌లో అంద జేశారు. విజయావకాశాలను అందిపుచ్చుకున్న స్వప్న, జయ వర్ధన్‌లను, కడు పేదరి కంలోనూ వారిని ప్రోత్సహించిన వారి తల్లిదం డ్రులు రాజగోపాల్, వెంకట లక్ష్మిలను విజన్ స్కూల్ సిబ్బ ంది, లి యోక్లబ్ ఆఫ్ యా డికి యువత, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించడంతో పాటు సాయ మందించి అభినందనలు అందజేశారు. వీరి గురించి విద్యార్థులకు వివరించి స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో విజన్ స్కూల్ యజమాని విశ్వనాథ్, అమర్, పూర్వ విద్యార్థి, లియోక్లబ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వప్న,జయవర్ధన్‌లకు ఆర్థిక, అభినందనలు అందిస్తున్న దాతలు

# హరిజన హాస్టల్ భూమిని కాపాడాలి

## - దానం చేసిన వాటిని అమ్ముకుంటున్నారు.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

హరిజనోద్ధరణకై దానం చేసిన భూమిని ఎలా అమ్ముకుంటారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండి పడ్డారు. సోమవారం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌ని జేఏసి ఆధ్వర్యంలో కలిసి సమ స్యను వివరించారు. సాకే హరి మాట్లాడుతూ.. ఉరవకొండ మండల కేంద్ర ంలోని సర్వే నెంబర్ 533 బి1లో 1941లోనే గాంధీ హరిజన హాస్టల్ పేరు మీద 1.65 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉంది. అయితే దీనిని కొంత మంది అన్యాక్రాంతం చేసేలా దొంగచాటుగా 23 సెంట్లు అమ్మారు. దీనిపై గాంధీ హరిజన హాస్టల్ కమిటీ కోర్టులో కేసు వేశారు. మిగిలిన భూమిని ఆక్రమణ దారుల చేతుల్లోకి పోతుందని వెంటనే అన్‌లైన్‌లో కమిటీ పేరు మీద ఎక్కించాలని దాదాపు 5 ఏళ్లుగా తిరుగుతూనే ఉన్నాం. తహశీల్దార్, ఆర్డిఓ, జేసి, కలెక్టర్ అందరికీ మొర పెట్టుకున్న ఫలితం లేదు. రాజకీయ నాయకులు ఎస్సీల మధ్య చిచ్చు రాజేసి వాడుకోవాలని చూడడము బాహ్యము కాదన్నారు. వందల కోట్లు విలువ చేస్తున్న ఆస్థిపై అందరి కళ్లు పడ్డాయని పట్టణ నడిబొడ్డున ఉన్న స్థలం దళితులకు అవసరం లేదన్నట్టుగా లోలో పల రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేద విదార్థులకు ఆ రోజుల్లో ఎంతో మంది భవి ష్యత్ మార్చి విద్య వంతులను చేసిందని స్థలం దీర్ఘకాలం దళిత ప్రయో జనాలకే చెందాలని తెలిపారు. దళిత సంక్షేమ అబివృద్ధి కోరుకునే అధికారులు, నాయకులు మా న్యాయమైన పోరాటానికి బాసటగా రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పాల్తూరు ఆనంద్ రాజు, సహాయ కార్యదర్శి గుజ్జల శంకరయ్య, సభ్యులు మీనుగ గోపాల్, వెంకటేష్, సుభాష్ పాల్గొన్నారు.



జేసికి సమస్యను వివరిస్తున్న సాకే హరి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఈ నెల 24వ తేదిన జరగనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని అనంతపురం జిల్లా మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షులు ఎటిఎం. నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, సిఐటియు నగర ఓల్డ్ టౌన్ కార్యదర్శి వై.వెంకటనారాయణ, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ విభ్యాగపు జిల్లా నగర అధ్యక్ష కార్యదర్శిలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి యస్.నాగేంద్ర కుమార్ జెండా ఊపి అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభిం చారు. ఈ ర్యాలీ టవర్‌క్లాక్, శ్రీకంఠం సర్కిల్, పాత ఊరు గాంధీ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్మికుల ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ ర్యాలీ నిర్వహించి తిరిగి నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర బైక్ ర్యాలీ ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, ఇంజినీరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# సేవలకు ప్రతిఫలం

## - సివిల్ సప్లై జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా పెద్దన్న - ఎట్టకేలకు ఆయన చేసిన సామాజిక సేవలకు మంచి గుర్తింపు లభించింది

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న పెద్దన్నకు సివిల్ సప్లై స్ జిల్లా మానిటరింగ్ కమిటీ, ఫుడ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ఎన్నికైనారు. ఆయనను ఈ పదవిలో నియమిస్తూ జిల్లా కలెక్టర్ గౌతమి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ.. ప్రజలకు అందుతున్న నిత్యావసర సరుకులు నిబంధనల మేరకు ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా ఉన్నతాధికారులతో కలసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా సుమారు దశాబ్దానికి పైగా వికలాంగులు, బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం ఉద్యమాలు చేసిన పెద్దన్నకు సమాజ సేవలు చేసేందుకు మరో సువర్ణ అవకాశం లభించింది. ఇదిలా ఉండగా పెద్దన్న కమిటీ సభ్యుడుగా నియామకం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. పెద్దన్న ఎంపిక పట్ల పలువురు ప్రజా సంఘాలనేతలు, కార్యకర్తలు తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



పెద్దన్న

# ఇళ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మసీదుల్లో సేవ చేస్తున్న ఇమామ్లకు, మౌజనులకు తాడిపత్రి మండలంలోని చిన్నపొలమడ గ్రామం వద్ద ఇళ్ల స్థలాలను మం జూరు చేశారు. ఇందులో ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఇమాములు, మౌజనులు, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



హాజరైన వైసిపి నాయకులు, ఇమాములు, మౌజనులు

# మున్సిపల్ కార్మికులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగౌరవ పరిచిన అధికారులు

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ ప్రతి సంవత్సరం ఇచ్చే బహుమతులకు మున్సిపల్ కార్మికులు అర్హులు కాదా.. 77వ స్వాతంత్ర్యం దినోత్సవ సందర్భంగా అనంతపురం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు మీకు ఇస్తున్న బహుమతులు ఇవే అంటూ హాట్ బాక్సులు ఇవ్వడం జరిగింది. కార్మికులందరూ తిరస్కరించి సోమవారం కార్యక్రమం సందర్భంగా అధికారులకు వెనక్కి ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కార్మికులు మాట్లాడతూ.. ప్రజలందరికీ సేవ చేసే క్రమంలో మా ప్రణాలు సై తం లెక్క చేయకుండా పనిచేస్తాం అని, మున్సిపల్ కార్మికులని మనుష లుగా గుర్తించండి అని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. సంవత్స రాలు తరబడి పెండింగ్‌లో ఉన్నా యో. . మున్సిపల్ నగరపాలక సంస్థలో, మా కుటుంబాలకు మా పిల్లలకు ఏదైతే వస్తాయో, అవిస్తే చాలు మహాప్రభో అని మొరపెట్టు కోవడం జరిగంది. కనీసం అనం తపుంజిల్లా కలెక్టర్ కూడా మున్సిపల్ కార్మి కులు గుర్తుకు రాలేదా అని ఆవేదనకు గురికావడం జరిగింది.



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కార్మికులు

# విజిలెన్స్ కమిటి మెంబర్‌గా జడ్పిటీసి భాస్కర్ ఎంపిక

బుక్కరాయసముద్రం, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ (ఫుడ్ అడ్వైజరీ కమిటీ) మెంబర్‌గా జడ్పిటీసి నీల ం భాస్కర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ప్రకటి ంచారు. ఇందులో చైర్మన్‌గా .జిల్లా కలెక్టర్,కో చైర్మన్‌గా జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, వైస్ చైర్మన్ జాయింట్ కలెక్టర్ తోపాటు అందరు ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, నలుగురు జడ్పిటీసిలు మెంబర్‌గా ఉంటారు. వారితోపాటు ఈ కమిటీలో సివిల్ సప్లైస్ అదికారులు, ఇతర అదికారులు మెంబర్స్‌గా ఉంటారు. ఈ కమిటీ యొక్క విధివిదానాలు ఈ నెల 25న జరిగే సమావేశంలో తెలియజేస్తారు.



జడ్పిటీసి భాస్కర్

# సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

## - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 16వ విడత సామాజిక తనికీ సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నేడు (మంగళవారం) 16వ విడత సామాజిక తనిఖీ 2022-23 ఎఫ్ఐ ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పథకం నిధుల సమన్వయంలో ఇతర శాఖలు చేసిన పనుల్లో ఎస్ఆర్‌పి ఎం.లోకేష్ నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు ఈ సమన్వయ సమావేశంలో ఉపాధిహామీ సిబ్బంది ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఇతర సమన్వయ శాఖలతో నిర్వహిస్తున్నట్లు, కనుక ఈ సమావేశానికి ఉపాధి హామీ సిబ్బంది సమన్వయ శాఖ అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు అందరూ హాజరు కావాలన్నారు.



నిర్మలాకుమారి

# జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల నిరసన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలపై సోమవారం పని చేసే ప్రదేశంలో భోజన విరామ ంలో నిరసన తెలిపారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు రెండు రోజులు నిరసన కార్యక్రమాలు భాగ ంగా జిల్లా వ్యాప్తగా అన్ని మండల కేంద్రాల ఆఫీసులలో, స్కూల్స్, కెజి బివి పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సి ంగ్, పార్ట్ ఐటం, ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా జేఏసి జిల్లా చైర్మన్ కె.విజయ్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్‌సో ర్సి ంగ్, పార్ట్‌టైం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. తక్షణమే ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు.



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేస్తున్న ఉద్యోగులు

# కోతలు లేని విద్యుత్‌ను సనఫరా చేయాలి

## ఇటుకలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపిన సిపిఐ నాయకులు



ఇటుకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కోతలు లేని విద్యుత్‌ను ప్రజలకు సరఫరా చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, మండల కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. రూరల్ మం డలంలో జరుగుతున్న విద్యుత్ కోతలకు నిరసనగా సోమవారం సిపిఐ మండల కార్యదర్శి ఎం. రమేష్ అధ్యక్షతన అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సిపిఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హజరై మాట్లాడుతూ రూరల్‌లోని గ్రామాల్లో విద్యుత్ ఎపుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ప్రజలు అర్థం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనడం జరుగుతు ంద న్నారు. అదే విధంగా రైతులు లక్షలు పెట్టుబడులు పెట్టీ బోరు బావుల కింద పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు పంటలకు నీళ్ళు లేక విద్యుత్ ఎప్పు డు వస్తుందో అన్ని రైతులు బోరుల వద్ద కాపలా ఉండాల్సి వస్తుందన్నారు. విద్యుత్ కోతల వలన ఇల్లులోని చిన్న పిల్లలు ,వృద్దులు ఇబ్బందులు పడా ల్సి న పరిస్థితి నెలకొందన్నారు. విద్యుత్ బిల్లు చెల్లించడం కోంచం ఆలస్యం అ యితే విద్యుత్ కలెక్షన్ తొలగించే అధికారులు నిత్యం విద్యుత్ కోతలు విధి స్తున్న అధికారులకు ప్రజలు పోన్‌లు చేస్తే తీసే తీరిక అధికారులకు లేదని మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పంధించి కోతలు లేని విద్యుత్‌ను ప్రజలకు నిరంతరం అందించాలని లేని పక్షంలో మండలంలోని రైతులు, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు స్వీకారం చూడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామకృష్ణ, రామాంజినేయులు, పద్మావతి, రవీంద్ర, ధనుంజయ, దుర్గాప్రసాద్, ఓబులేష్, అజయ్‌కుమార్, నల్లప్ప, వెంకటరాముడు, అక్కులప్ప, గోవిందు, యూగేంద్రరెడ్డి, శ్రీరాములు, ఎర్రపోతన్న, నారాయణస్వామి, మల్లికార్జున, రెడ్డప్ప, నాగభూషణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ ఆరా

## - రోజురోజుకు మెరుగుపడుతున్న డీఈఓ ఆరోగ్యం



డీఈఓ ఆరోగ్య పరిస్థితిపై ఎస్తేర్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఓ డా.యుగంధర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

బ్రెయిన్ స్ట్రోక్‌తో గత రెండు రోజులుగా బెంగుళూరులోని ఎస్తేర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. సాయిరామ్ ఆరోగ్య పరిస్థితిపై జిల్లా కలెక్టర్ గౌతమి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.యుగంధర్ ద్వారా ఆరాతీస్తున్నారు. అందులో భాగంగా సో మవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బెంగుళూరులోని ఎస్తేర్ ఆసు పత్రికి పంపించి డీఈఓకు అందిస్తున్న వైద్యసేవలపై కలెక్టర్ ఆరాతీశారు. డీఈఓకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చెప్పారని, ఎస్తేరు ఆసుపత్రి వైద్యులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చెప్పడం జరిగింది. ఆదివారం కంటే సోమవారం డీఈఓ ఆరోగ్యపరిస్థితి మరి ంత మెరుగుపడిందని, మరో రెండు మూడు రోజులు అబ్జర్వే షన్‌లో ఉంచాలని వైద్యులు చెప్పడం జరిగింది. డీఈఓ త్వర గా కోలుకుని మన అందరి మ ధ్యకి రావాలని విద్యాశాఖ, సమ గ్ర శిక్ష అధికారులు, ఉద్యోగు లు, ఎంఈ ఓలు, హెచ్‌ఎం లు, టీచర్లు, ప్రైవేట్ పాఠశాలల కర స్పాండెంటు ఆకాంక్షిస్తున్నారు.

# ఒక డిఎను ప్రకటించినందుకు సంబరాలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

దసరా కానుకగా ఒక డిఏను విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మల్లు శ్రీధర్‌రెడ్డి, అలాగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇంగ్లీష్ మీడి యంలో బోధనా నైపుణ్యాలను చూపుతున్నఉపాధ్యాయులకు మండలం, జిల్లా, రాష్ట్రస్థాయి ప్రత్యేక అవార్డులను అందించుట, మూడవ తరగతి నుంచి టోయిఫెల్ ఎగ్జామ్స్ పెట్టడం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలను విదేశీ విద్యకు పంపించుట, ముఖ్యమంత్రికి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రాముఖ్యతపై ఉన్న మక్కువను తెలుపుచున్నదని ఒక ప్రకటనలో తెలిపారు.

# పూర్తి సరికొత్త అప్రిలియా ఎస్ఆర్‌స్టార్మ్ 125ను విడుదల చేసిన అప్రిలియా ఇండియా

అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఇటాలియన్ పియాజియో గ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ, ఐకానిక్ వెస్పా, స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని పనితీరు లగ్జరీ పోర్ట్‌ఫోలియోకు ఆసక్తికరమైన జోడింపు చేస్తూ అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125కి అద్భుతమైన జోడింపును ప్రకటించింది. కొత్త స్కూటర్ 4 రంగులు- మాట్ బ్లాక్, మ్యాట్ రెడ్, మ్యాట్ ఎల్లో, గ్లోసీ వైట్-లో లభిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అద్భుతమైన యాక్సలరేషన్ అందించగలదని నిరూపించబడిన అసాధారణమైన ఐ గెట్ ఇంజన్‌ను కలిగిన, కొత్త ఆప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125సిసి, 3-వాల్వ్ 4-స్ట్రోక్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ స్కూటర్ చాలా చురుకైనది, కేవలం 9.6 సెకన్లలో 0-60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని, తద్వారా రైడర్‌లు తమ రోజువారీ సిగ్నల్- టు- సిగ్నల్ రేస్‌లో గెలుపొందడంలో సహాయపడుతుందన్నారు. భారతదేశం లోని 250కుపైగా ప్రత్యేక వేస్పా, అప్రిలియా డీలర్‌షిప్‌లలో 20 ఆగస్టు 2023 నుంచి అందుబాటులో ఉంటుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.